
హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, భక్తులు


చొప్పదండి: ఆలయానికి విరాళం అందిస్తున్న రిటైర్డ్ ఎంఈవో రాంరెడ్డి


చిగురుమామడి: ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దంపతులు


హుజూరాబాద్‌లో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

ఆధ్యాత్మికం

మత్స్యగిరీంద్రస్వామి హుండీ ఆదాయం రూ.1,28,610

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో సోమవారం హుండీలు లెక్కించినట్లు ఈవో సుధాకర్ తెలిపారు. రూ.1,28,610, 10 గ్రాముల మిశ్రమ బంగారం, కిలోన్నర వెండి భక్తులు హుండీలో కానుకలుగా వేశారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, చైర్మన్ మల్హారావు, సర్పంచ్ కిషన్‌రావు, అర్చకులు శేషం మురళీధరాచార్యులు, మాదవాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగపడిగె(తొడుగు) బహూకరణ

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామ ఊరగుట్టపై ఉన్న శివాలయంలోని శివలింగానికి దాదాపు రూ.1.15 లక్షల విలువ గల నాగపడిగె(తొడుగు)ను తాడ తిరుపతిరెడ్డి శ్రీదేవి దంపతులు బహూకరించారు. సోమవారం పూజారి రామక మల్లినాథశాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి దంపతులను ఆశీర్వదించారు. దంపతులు బహూకరించిన నాగపడిగెను పూజారి శివలింగానికి తొడిగారు. ఏటా శివరాత్రిన జరిగే జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించాలని దంపతులు ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు. ఎన్నో ఏళ్లుగా నిరాధరణకు గురైన శివాలయం నేడు ఆదరణ పొందనుందని పలువురు గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. వెంట మడమడకల రాజిరెడ్డి, మాచమల్ల కిషోర్, పలువురు ఉన్నారు.

ఆలయానికి రూ. 20 వేల విరాళం

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఎంఈవో గుర్రం రాంరెడ్డి, భారతి దంపతులు సోమవారం రూ. 20,016 విరాళం ప్రకటించారు. ఈమేరకు ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మునిగాల సుధాకర్ గౌడ్, ఎలిగేటి రాములు, మాజీ అధ్యక్షుడు నలుమాచు రామకృష్ణ, కార్యదర్శి ఉస్కె రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

హుజూరాబాద్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో సోమవారం ప్రణవ్ అన్న సేవాదళం ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఖలీద్ హుస్సేన్, రిటైర్డ్ ఎంఈవో జమదగ్ని, పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, జ్యోతిబాపూలే కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్, దాట్ల ప్రభాకర్, పద్మశాలీ సంఘం హుజూరాబాద్ టౌన్ కన్వీనర్ ఇప్పలపల్లి చంద్రశేఖర్, నాయకులు తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

గ్రామాలకు బస్సులు నడిపించాలని వినతి


వినతిపత్రం అందిస్తున్న ఎంపీపీ కవిత

రామడుగు: మండలంలోని మోతె, గాండ్లపల్లి, రుద్రారం, దత్తోజీపల్లి, లక్ష్మీపూర్, వెంకట్రావుపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కోరుతూ ఎంపీపీ కలిగేటి కవితలక్ష్మణ్ కరీంనగర్- 2 డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామాలకు బస్సు సౌకర్యంలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణం బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బండ అజయ్‌రెడ్డి, సర్పంచులు ఒంటెల అమరేందర్‌రెడ్డి, జవ్వాజీ శేఖర్, నాయకులు గుర్రం రాజశేఖర్‌గౌడ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం, నగదు


బియ్యం అందిస్తున్న నిర్వాహకులు

జమ్మికుంట: మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన నూతికాడి విజయ అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వాహకులు సోమవారం రూ.5 వేలు, యాభై కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పల్లె రవిగౌడ్, గిరవేన రాజయ్య, గిరవేన భిక్షపతి, తాటిగంటి వీరాస్వామి, గండి రంజిత్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలన


పనులు పరిశీలిస్తున్న ప్రణవ్, నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని బస్టాండ్ వెనుక నిలిచిపోయిన అంబేద్కర్ భవన నిర్మాణ పనులను సోమవారం కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ పరిశీలించారు. భవన నిర్మాణం పూర్తయ్యేందుకు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

మిత్రుల ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

తిమ్మాపూర్: మండలంలోని రామ్ హనుమాన్ నగర్ గ్రామానికి చెందిన గుంటుక శ్రీనివాస్ తల్లి అనసూయ అనారోగ్యంతో ఈ నెల 3న మృతిచెందింది. సోమవారం శ్రీనివాస్ క్లాస్‌మెట్స్ (వచ్చునూర్ పాఠశాల 2007–08 పదో తరగతి) హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించి శ్రీనివాస్‌ను పరామర్శించారు. అనంతరం సేకరించిన రూ.13 వేలు బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో డి.శ్రీనివాస్, హరీశ్, మీనేశ్, మహేశ్, శ్రీధర్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, శంకర్, సుమన్, వినయ్‌కుమార్, శేఖర్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు


రామడుగు: దేశరాజ్‌పల్లిలో మహాలక్ష్మీ కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విప్లవాత్మక మార్పు
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం దేశంలోనే విప్లవాత్మక మార్పు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో సోమవారం రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. పది లక్షల వరకు కార్పొరేట్ వైద్య సౌకర్యం కల్పించడం జరుగుతుందని, హైదరాబాద్ వేదికగా సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారని, వాటిలో రెండు పథకాలను ప్రారంభించామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల కరెంటు అందిస్తారని, ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు కోసం కరెంటు రాదని ప్రచారం చేస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని కోరారు. ఎన్నికల ప్రచారంలో దేశరాజ్‌పల్లిని దత్తత తీసుకున్నట్లు ప్రకటించానని, దానిప్రకారం అభివృద్ధి చేస్తానని వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్‌డీఏ పీడీ శ్రీలతారెడ్డి, ఎంపీపీ కలిగేటి కవిత, తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో భాస్కర్‌రావు, సర్పంచ్ కోల రమేశ్, ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి, డీఎంహెచ్‌వో జుబేరియా బేగం, ఆర్టీసీ డిపో మేనేజర్, పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు సత్యప్రసన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంజనీప్రసాద్, మండల వైద్యాధికారి రమేశ్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండిగ్ పనుల నివేదికలు తయారు చేయాలి

గంగాధర: చొప్పదండి నియోజకవర్గంలో ఇరిగేషన్‌కు సంబంధించి పెండింగ్ పనుల వివరాల నివేదికలు తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులు సూచించారు. ఇరిగేషన్ అధికారులతో నియోజకవర్గంలోని ప్రాజెక్టులు, పెండింగ్ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతులు యాసంగి సాగుకు సిద్ధమవుతున్నందున నారాయణపూర్ రిజర్వాయర్‌ను ఎల్లంపల్లి నీటితో నింపాలని, రెండేళ్ల క్రితం గండిపడ్డ గంగాధర ఎల్లమ్మ చెరువుకట్ట మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. పెండింగ్ పనులకు సంబంధించి అధికారులు నివేదికలిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతూ.. గంగాధర, రామడుగు మండలాల్లో ప్రజల సౌకర్యం కోసం అనుకూలంగా ఉన్న గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. సమావేశంలో ఎస్‌ఈ శివకుమార్, ఈఈ సుధాకిరణ్, అశోక్, డీఈఈ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నియామకం


శాతరాజు యాదగిరి

మానకొండూర్‌రూరల్: మండలంలోని కొండపలకలకు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు శాతరాజు యాదగిరి మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియామకమయ్యారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, యాదగిరికి నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. జడ్పీటీసీ శేఖర్, సర్పంచ్ పృథ్వీరాజ్, రామంచ గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ నెల్లి మురళి, తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

మద్యం షాపును తరలించాలి

చొప్పదండి: మండల కేంద్రంలోని గ్రంథాలయం దారి పక్కన ఏర్పాటు చేసిన మద్యం షాపును మరో చోటుకి తరలించాలని కోరుతూ స్థానిక మహిళలు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గ్రంథాలయంకు వెళ్లేవారికి, మహిళలకు, ఇబ్బందిగా ఉందని, అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ పమేలా సత్పతికి ఫిర్యాదులో విన్నవించారు. మద్యం షాపును వేరో చోటుకి తరలించి న్యాయం చేయాలని కోరారు.

పరకాల ఎమ్మెల్యేను కలిసిన నాయకులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్‌రూరల్: వేములవాడ రాజన్నను దర్శనం చేసుకొని వస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మండలంలోని సింగపూర్ దేవాలయం వద్ద నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ కొలుగూరి సూర్య కిరణ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి మిడిదొడ్డి రాజు, వేణు, మునిదీప్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు అశ్విత్, రాహుల్, భరత్, రాకేశ్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

గంగాధర: కొన్నేళ్లుగా విద్యాబోధన చేసి పదోన్నతి, బదిలీపై వెళ్తున్న మండలంలోని ఉప్పరమల్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు సోమవారం తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. హెచ్‌ఎం వేముల నర్సింహారెడ్డి, మాథ్స్ టీచర్ ప్రభాకర్, బయాలజీ టీచర్ ప్రభాకర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వేణుకుమార్, ప్రభావతి, తిరుపతిరావు, రాజిరెడ్డి, రాజేందర్, వీడీసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


సన్మానిస్తున్న వీడీసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తా


ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: ఎమ్మెల్యేగా గెలిపించిన హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడానికి కృషి చేస్తానన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందుండి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధైర్యపడొద్దని, కష్టపడి గెలిపించినందుకు ప్రజాప్రతినిధులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలుపించుకోవాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, రైతుబంధు, పంటకు బోనస్ వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ స్వప్నకోటి, కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేశ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి


శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న నాబార్డు ఏజీఎం జయప్రకాశ్

హుజూరాబాద్: మహిళలు ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని నాబార్డు ఏజీఎం జయప్రకాశ్ అన్నారు. పట్టణంలో నాబార్డు, స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహిళల ఉపాధి శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు శిక్షణ పొంది కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలని, ప్రస్తుత రోజుల్లో మహిళలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నారని, స్వయం ఉపాధితో ముందుకెళ్లాలన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్పందన సేవా సొసైటీ సభ్యులు తిరుపతి, గౌతమి, ట్రైనర్లు లతారెడ్డి, అశోక్, సుజాత తదితరులు ఉన్నారు.

గురుకులంలో నీటి కష్టాలు!

- పనిచేయని బోరుమోటారు
- బకెట్లలో నీరు తెచ్చుకుంటున్న విద్యార్థినులు


బకెట్లతో నీళ్లు తెచ్చుకుంటున్న విద్యార్థినులు

తిమ్మాపూర్: ఎల్‌ఎండీ కాలనీలోని ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులు నీటికష్టాలు ఎదుర్కొంటున్నారు. బోరు మోటార్ చెడిపోయి నిత్యావసరాలకు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు బయటి నుంచి బకెట్లలో నీళ్లు తెచ్చుకొని సర్దుకుంటున్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో సుమారు 80 మంది విద్యార్థినులు ఉన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. ఉదయం విద్యార్థులు లేచేసరికి నీళ్లు రావడంలేదు. బోర్ ఆన్‌చేసి చూడగా పనిచేయడంలేదు. రాత్రి వేళల్లో హాస్టల్‌లో ఉండాల్సిన సిబ్బంది ఉదయం వరకు రాకపోవడంతో పక్కన 100 మీటర్ల దూరంలోని ప్రభుత్వ కార్యాలయం నుంచి బకెట్ల ద్వారా నీరు తెచ్చుకొని కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. ఈవిషయమై సిబ్బందికి చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని సిబ్బంది హాస్టల్లో లేరని పలువురు విద్యార్థులు వాపోయారు.

అడిగితే బెదిరింపులే..

ఈ విషయమై స్థానికులు, తల్లిదండ్రులు ప్రశ్నిస్తే ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌వో వారి వివరాలను తీసుకొని దళిత సంఘాల నాయకులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపించారు. దీంతో ప్రశ్నించాలంటనే ఈమెకు భయపడాల్సి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు. హాస్టల్‌లో ఉన్న సమస్యలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారులను కూడా దళిత సంఘాల నాయకులతో భయభ్రాంతులకు గురిచేసి ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉపయోగించుకుంటున్నట్లు పలువురు సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని హాస్టల్‌లో తమకు సరైన వసతులను కల్పించాలని ఎస్‌వోపై చర్యలు తీసుకొని విద్యకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా చూడాలని పరువులు విద్యార్థులు కోరుతున్నారు.

క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈవో


అభిరామ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, టీచర్లు


రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

హుజూరాబాద్: పట్టణ శివారులోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థి బి. అభిరామ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ గద్దాల శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6, 7, 8వ తేదీల్లో హన్మకొండలో జరిగిన హైజంప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, ఈ నెల 20వ తేదీన మహారాష్ట్రలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడని వివరించారు. విద్యార్థిని అసిస్టెంట్ ప్రిన్సిపాల్ నరేశ్, పీఈటీ ఇమ్మడి భరత్‌కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

హాకీ క్రీడాకారుల ఎంపిక పోటీలు

హుజూరాబాద్ పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో సోమవారం ఉమ్మడి జిల్లా స్థాయి హాకీ క్రీడాకారుల సెలక్షన్ పోటీలు ప్రారంభమయ్యాయని ఎస్‌జీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సొల్లు సారయ్య తెలిపారు. నాలుగు జిల్లాల నుంచి 220 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడాకారులను ఎంఈవో కేతరి నరసింహారెడ్డి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ కన్వీనర్ వేముల రవికుమార్, హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్: మండలంలోని ఆకునూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా హెచ్‌ఎం రామస్వామి సోమవారం విద్యార్థులను అభినందించారు. సంజన, ప్రగతి, రాహుల్‌లు ఈ నెల 13, నుంచి 15వ తేదీ వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని హెచ్‌ఎం తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ రాజుకుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేత

జమ్మికుంట/మానకొండూర్‌రూరల్:: పట్టణంలోని టీఎస్‌డబ్ల్యూ ఆర్‌ఎస్(బాలుర)లో హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు పదో తరగతి విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. ప్రిన్సిపల్ కుమారస్వామి, అధ్యాపక బృందం, విద్యార్థులున్నారు. మానకొండూర్‌రూరల్ మండలంలోని పచ్చునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు జగదీశ్ పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. డీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, టీచర్లు కాత్యాయిని, విజయకుమారి, సరోజన, లక్ష్మీనారాయణ, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేసిన ట్రస్ట్ నిర్వాహకుడు జగదీశ్, ఉపాధ్యాయులు